
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
బుధవారం 21-5-2025 పేజీలు : 8

కరీంనగర్ మే 20 :

జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న కొత్తపల్లిలో సీలింగ్ పరిధిలో ఉన్న భూముల్లో అక్రమ రిజిస్ట్రేషన్లు చేసి రియల్ మాఫియా, దళారులు అధికారులతో కలిసి లక్షల్లో దండుకున్నారు. ఈ అక్రమాలపై ముప్పై ఏళ్ల క్రితమే కొందరు హైకోర్టులో ఫిర్యాదు చేశారు. కోర్టు ఆదేశాల మేరకు కలెక్టర్ విచారణ జరిపించి అవి సీలింగ్ భూములని తేల్చిచెప్పారు. ఆ భూముల్లో ఎలాంటి లావాదేవీలు చేయవద్దని హైకోర్టు అధికారులను ఆదేశించింది. కొందరు వ్యక్తులు మళ్లీ కోర్టును ఆశ్రయించడంతో ఆ వ్యవహారం వాయిదాల్లో నానుతూ వచ్చింది. భూముల వ్యవహారం కోర్టులో ఉండగానే కొందరు రియల్ వ్యాపారులు రంగప్రవేశం చేసి అధికారులు, ఇతరుల అండతో ఆ భూముల్లో 476 రిజిస్ట్రేషన్లు చేసి జేబులు నింపుకున్నారు. మళ్లీ ఈ వ్యవహారాన్ని కొందరు లోకాయుక్త దృష్టికి తీసుకువెళ్లగా లోకాయుక్త కలెక్టర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈ భూములను సీలింగ్ భూములుగా పేర్కొంటూ కలెక్టర్ ఆయా రిజిస్ట్రేషన్లను రద్దు చేయాల్సిందిగా గంగాధర సబ్ రిజిస్ట్రార్‌కు ఆదేశాలు జారీ చేశారు.

# సీలింగ్ భూముల్లో అక్రమ రిజిస్ట్రేషన్లు



- హైకోర్టు ఉత్తర్వులు బేఖాతరు
- 2008లోనే హైకోర్టు ఆదేశాలు
- రిజిస్ట్రేషన్ల రద్దుకు కలెక్టర్ ఆదేశాలు
- కొత్తపల్లిలోని సర్వే నెం. 175, 197, 198లో 476 రిజిస్ట్రేషన్లు రద్దు

## దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టాం

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచాం

పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), మే 20 :

దేశానికి ఆదర్శంగా ప్రభుత్వ రూపొందించిన భూ భారతి చట్టం నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి , ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం - 2025 పై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్ %డ%పబ్లిక్ రిలేషన్స్) హర్కర వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ టి.భాను ప్రసాద్ రావు లతో కలిసి పాల్గొన్నారు.

మిగతా 6లో...

## నైపుణ్య అభివృద్ధి శిక్షణతో ఉపాధి అవకాశాలు పెంపు

రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు

త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ సర్వే నిర్వహణ

సింగరేణి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), మే-20:
వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మాత్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.మంగళవారం రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని ఎం.వి.టి.సి నందు సింగరేణి సంస్థ సి.ఎస్.ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ (నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం)ను రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ జె.అరుణశ్రీ, రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ నిరుద్యోగ యువతీ యువకులలో వృత్తి నైపుణ్యత పెంచి, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం వివిధ ఏరియాలలో ఇలాంటి శిక్షణా కేంద్రాలు నిర్వహిస్తుందన్నారు. ఈ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా సుమారు 38




కోర్సులలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వబడుతుందని, అలాంటి శిక్షణా కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు. శిక్షణ పొందే అభ్యర్థులు సర్టిఫికెట్ కోసమే కాకుండా, పూర్తిస్థాయిలో శిక్షణ పొంది నిజమైన నైపుణ్యాన్ని సాధించాలని కోరారు.

మిగతా 7లో...

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరుపై సానుకూలంగా స్పందించిన మంత్రులు




**సుల్తానాబాద్ మే 20 (ప్రజా జ్యోతి)**
పెద్దపల్లి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేసే విషయమై రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు. మంగళవారం జిల్లాలోని ఎలిగేడు మండలం ముప్పిరితోటలో జరిగిన రెవెన్యూ సదస్సుకు హాజరైన మంత్రులకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేశారు. జిల్లాలో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తున్న విధంగా 250 గజాల ప్రభుత్వ స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే జర్నలిస్టుల కోసం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ పథకానికి బదులు రూ.10 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించాలని, వివిధ కారణాల వల్ల మృతి చెందే జర్నలిస్టులకు రైతు బీమా వలే రూ.10 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పించాలనీ కోరారు. అక్రిడిటేషన్ కార్డు గల జర్నలిస్టులందరికి ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రయాణించేందుకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే విధంగా చొరవ చూపాలని, జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో 50 నుంచి 75% వరకు రాయితీ కల్పించాలని, జిల్లా కేంద్రంతో పాటు మంథని, సుల్తానాబాద్, ఆయా మండల కేంద్రాల్లో ప్రెస్ భవన్ ల కోసం ప్రభుత్వ స్థలాలు కేటాయించి భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలనీ కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా మీ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.

**ఇళ్ల స్థలాలపై కలెక్టర్కు ఫోన్ చేసిన మంత్రి శ్రీధర్ బాబు..**
జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు గాను తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు. జిల్లాలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు గాను ఎక్కడెక్కడ ప్రభుత్వ స్థలాలు ఉన్నాయో గుర్తించాలని శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు ఫోన్ చేసి ఆదేశించారు. స్థలాలు గుర్తించగానే అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి తీరుతామని, ఈ విషయమై పెద్దపల్లి, రామగుండం శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు, రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ కలిసి మాట్లాడుకుని తమ సమస్యను పరిష్కరిస్తామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుర్రసంపత్ కుమార్ గౌడ్, రాష్ట్ర మఫిషియల్ కమిటీ సభ్యులు సామల హరికృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమూర్తి యాదవ్, భూకల సారయ్య, సీనియర్ జర్నలిస్టులు గుడ్ల శ్రీనివాస్, కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, మల్లేష్ యాదవ్, కల్వల శంకర్, తిరుపతి గౌడ్, లక్ష్మీపతి, అశోక్, సతీష్ రెడ్డి, రంజిత్, నాగపురి తిరుపతి, జె లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

# సంఘం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న తమపై ఆరోపణలు సరికాదు..

**మెజార్టీ సభ్యులు ఒప్పుకోకపోవడంతోనే వాటదనం పంపిణీ వాయిదా వేసాం..**

**సొసైటీ నిధులను వాడుకున్నట్లయితే బహిరంగ చర్చకు సిద్ధం..**

**విలేకరుల సమావేశంలో ఇందుర్తి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కమిటీ..**



**చిగురుమామిడి మే 20(ప్రజా జ్యోతి)**
మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అభివృద్దే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్న తమపై పలు ఆరోపణలు చేస్తూ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంపై సహకార సంఘం అధ్యక్షులు గట్టు శ్రీనివాస్,డైరెక్టర్లు విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి మత్యపారిశ్రామిక సహకార సంఘము అధ్యక్షుడు గట్టు శ్రీనివాస్ తోపాటు కార్యవర్గంపై ఇందుర్తి,గాగిరెడ్డిపల్లె గ్రామ పరిధిలోని బరిగేలపల్లె గ్రామాలకు చెందిన దాదాపు 10మంది సాధారణ సభ్యులు ప్రజావాణిలో ఇచ్చిన అసత్య ఆరోపణలపై మాట్లాడారు.ఈ సందర్భంగా గట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ తాము ఎన్నికై 16నెలలు అవుతుందని,ఇప్పటివరకు సంఘము బైల ప్రకారం 4సర్వ సభ్య సమావేశాలు 2నెలల కొకసారి కార్యవర్గ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ సమావేశలలో డైరెక్టర్ ల ఆమోదం పొందిన తీర్మానాలను మాత్రమే ఆమలు చేయడం జరిగిందన్నారు.గత సంవత్సరం చేపలు పట్టగా వచ్చిన నిధులను,ఇందుర్తి ఊర చెరువు చేపలు విక్రయించిన వచ్చిన నిధులను సోసైటి ఉమ్మడి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు.ఖాతా నుండి మెజార్టీ డైరెక్టర్ ల తీర్మానల మేరకే చేప పిల్లల కొనుగోలుకు,లిజులు,ఆడిట్ లు,వరద వస్తే చేపలు కొట్టుకుపోకుండా మత్తడి వద్ద కనీలు,జాలి ఏర్పాటు చేయడం జరిగిందని శ్రీనివాస్ పేర్కొన్నారు.సాధారణ ఖర్చులకు ఖర్చు తీయడం జరిగిందని,మిగత డబ్బులు అకౌంట్ లోనే ఉన్నాయని,అటు నిధులను డ్రా చేసి ఎవరు వాడుకోలేదని చెప్పారు.అట్టి డబ్బును సభ్యుల వాటాల ప్రకారం పంపిణీ చేయడానికి తీర్మానం ప్రవేశ పెట్టగా మెజార్టీ డైరెక్టర్ ల ఆమోదం పొందలేదని,కొంతమంది డైరెక్టర్లు వాటా ధనం పంపిణీకి ఒప్పుకోకపోవటం వల్లనే పంపిణీ చేయలేదని చెప్పారు.అలాంటి డైరెక్టర్ లే ప్రస్తుతం మాపై తప్పుడు ఆరోపణలు ప్రచారం చేస్తూ సాధారణ సభ్యులను మాపై రెచ్చగొడుతున్నారు.వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో కార్యవర్గం చేసిన తీర్మానం మేరకు చేపలు పట్టేందుకునిర్ణయం తీసుకున్నామని చెప్పారు.మాపై పోటీ చేసి ఓడిపోయిన వారు మేము సంఘము కోసం చేసే అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక వక్ర బుద్దితో అతి తెలివిని ప్రదర్శిస్తున్నరాని ధ్వజమెత్తారు. అలాంటి వారిని సంఘము యొక్క నియమ నిబంధనల ప్రకారం సంఘం తీర్మానం మేరకు చర్యలు తీసుకోక తప్పదని తెలిపారు.గత పాలక వర్గాలు చేసిన తప్పులను సోసైటి పరిధిలో లేని విషయాలను మాపై రుద్దుతూ సంఘము అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డుపడితే చట్ట ప్రకారం చర్య తీసుకోబడుతుందని హెచ్చరించారు. అభివృద్ధి బాటలో నడుస్తున్న సంఘాన్ని కొంతమంది కావాలని దుచర్యకు పాల్పడుతున్నారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గట్టు శ్రీనివాస్,కార్యదర్శి కూన ముత్తయ్య,ఉపాధ్యాక్షుడు బొల్లి రాజయ్య, డైరెక్టర్లు కన్నం కనుకయ్య,గట్టు బాబు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మిస్తున్న తహసిల్దార్ కార్యాలయం పరిశీలన



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 20**
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో రూపాయలు 50 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న తహసిల్దార్ కార్యాలయం పనులను భూపాలపల్లి జిల్లా పెద్దపల్లి జిల్లాల ఇన్చార్జి ఎస్పీ చక్రవర్తి మంగళవారం రోజున పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు ఈయన వెంట డి ఈ దేవేందర్ ఏ ఈ జగదీష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదానికి పొంచి ఉన్న రోడ్డు

**నివారణకు చర్యలు తీసుకోవాలని పదో వార్డు వార్డ్ ప్రజలు**




**పెద్దపల్లి మే 20 (ప్రజా జ్యోతి)**
పెద్దపల్లి మున్సిపల్ కేంద్రంలోని రంగంపల్లి రిలయన్స్ బంకు పక్క నుండి చీకురాయి వెళ్లే ప్రధాన రహదారి ప్రమాదానికి పొంచి ఉంది రంగంపల్లి ( బండల్లో ) ప్రభుత్వ పాఠశాల నుండి చీకురాయి రోడ్డు మధ్యలో సిసి రోడ్డుపైన డ్రైనేజీ పైపు పలగడంతో ఆ ప్లేస్ ప్రమాదాలకు గురవుతుంది రాత్రిపూట ఆ రోడ్డుపై వెళ్లాలంటే ధైర్యం చేయాల్సిందే చీకురాయి భోజన్నపేట రంగంపల్లికి ప్రధాన రహదారి కావడంతో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల రోడ్డు ధ్వంసం అవుతుంది దీనిపైన మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత పనులతో పాటు డ్రైనేజ్ వ్యవస్థను పునరుద్ధించాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

# హనుమంతుని అనుగ్రహంతో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలి

**మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

హనుమంతుని అనుగ్రహంతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని తారపల్లి గ్రామంలో హనుమాన్ మాలాదారులఇరుముడి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు మంగళవారం రోజున చేపట్టారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఘాజనవేన సదయ్య హనుమ న్ మాలాదారులు కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులు మేలుకువలు పాటించి విద్యా బోధన చేయాలి

**మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 20**
ఉపాధ్యాయులు మెలుకువలు పాటించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ ఉపాధ్యాయులకు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మండల విద్యాధికారి కార్యాలయంలో మనం గల వారం రోజుల ఐదు రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి పలు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆర్పిలు సదయ్య స్వప్న మల్లికార్జున్ వేణు కుమార్ దేవేందర్ భానుచందర్ రాజేందర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## జమ్మికుంటలో యువతి మిస్సింగ్




**జమ్మికుంట, మే20 ( ప్రజాజ్యోతి ):**
డిగ్రీ సప్లమెంటరీ పరీక్ష ఉందని వెళ్లిన యువతి తిరిగి ఇంటికి రాలేదని తండ్రి దేవి నర్సింగ్ లాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. జమ్మికుంటకు చెందిన దేవి నర్సింగ్ లాల్ రైల్వే ఉద్యోగి కాగా అతనికి ఇద్దరు అమ్మాయిలు. చిన్న కూతురు దేవి చందన (25) సోమవారం ఉదయం డిగ్రీ పరీక్ష కి వెళ్ళింది. సాయంత్రం అయినా ఇంటికి రాకపోవడంతో తన బంధువులకి స్నేహితులకి ఫోన్లు చేయగా ఆచూకీ దొరకలేదని దరఖాస్తు ఇవ్వగా మిస్సింగ్ కేసు నమోదు చేయడమైనది..

## కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఘనంగా హనుమాన్ శోభయాత్ర

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 20**
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో హనుమాన్ దీక్షపరులు పెద్దమ్మతల్లి దేవాలయం నుండి ప్రధాన రహదారుల గుండా డీజే పాటలతో శోభాయాత్ర మంగళవారం రోజున నిర్వహించారు ఊరంతా హనుమాన్ పాటలతో మారుమోగింది ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్ కుమార్ హనుమాన్ దీక్ష పరులు కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు



# అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**2 బంగారు పతకాలు,3వెండి పతకాలు ,3 కాంస్య పతకాల సాధన**

**అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే-20:**
అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన కనబరిచారని వీరికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అంతర్జాతీయ స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచిన పెద్దపల్లి జిల్లా విద్యార్థినులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మే 17 18 తేదీలలో ఉత్తరాఖండ్ హరిద్వార్ ఓకేనావ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి కరాటే 2025 పోటీలలో పెద్దపల్లి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు. అంతర్జాతీయ కరాటే 2025 పోటీలలో పెద్దపల్లి మహాత్మ జ్యోతిభా పూలే పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు. అండర్ 14 కట్ ఆఫ్ కుమితి విభాగంలో 2 బంగారు పతకాలు, 3వెండి పతకాలు, 3 కాంస్య పతకాలు సాధించారని అన్నారు. అండర్ 14 కటాస్ కుమితి విభాగంలో టి. శరణ్య బంగారు వెండి, పతకం జి.కృష్ణవేణి బంగారు, కాస్య పతకం జీ.వైష్ణవి వెండి కాస్య పతకం టి రక్షిత వెండి కా కాస్య పతకం యు కీర్తన వెండి కాశ్యం పతకం సాధించడం జరిగిందని తెలిపారు .అంతర్జాతీయ స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ కర్ర వెంకటేష్, ప్రిన్సిపాల్ మనిదీప్తి ఇన్స్పెక్టర్ అలేఖ్య విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



# గీర్వాణి విద్యాలయంలో ఉచిత యోగ, భగవద్గీత శిక్షణ

**చొప్పదండి మే 20(ప్రజా జ్యోతి):**
చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత యోగ, భగవద్గీత శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండ గంగయ్య మాట్లాడుతూ నేటి కాలంలో విద్యార్థినీ, విద్యార్థులను పెడ ధోరణులు పడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. నైతిక విలువల గురించి, భగవద్గీత, మన సంస్కృతి సంప్రదాయాల గురించి నేర్పించాలనే గట్టి సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకుడు సత్తినేని శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత, పాఠశాల కోఆర్డినేటర్ లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఉల్లంపల్లిలో ఘనంగా శ్రీరామ యజ్ఞం..

**అర్చకులు కుర్జి ఆదిశేషు వర్ధనస్వామి చేతుల మీదిగా ప్రత్యేక పూజలు..**

**భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు..**

**చిగురుమామిడి మే 20 (ప్రజా జ్యోతి)**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలోని శ్రీభక్తాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ ఆంజనేయ స్వామి దీక్షపరుల ఆధ్వర్యంలో మంగళవారం శ్రీరామ యజ్ఞాన్ని శ్రీహరిహరా పీఠం వ్యవస్థాపకులు, హరిహర ఓదెల మల్లన్న క్షేత్రం ప్రధాన అర్చకులు కుర్జి ఆదిశేషు వర్ధనస్వామి చేతుల మీదుగా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి దీక్షపరుల సమక్షంలో ఆంజనేయ స్వామికి ఉదయం నుండి ప్రత్యేక పూజ కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. మహాగణపతి పూజ, పుణ్యాహవచనం, పంచామృతాభిషేకం,అగ్ని ప్రతిష్ట, గణపతి హోమం,నవగ్రహ హోమం, శ్రీరామచంద్ర స్వామికి రామ యజ్ఞం,మహా పూర్ణహుతి, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు సామూహిక మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. శ్రీ ఆంజనేయ స్వామి దీక్ష పరులు హనుమాన్ శోభయాత్రను వైభవంగా నిర్వహించారు. జై శ్రీరామ్ జై హనుమాన్ అంటూ సంతోషంగా గడిపారు. శ్రీ ఆంజనేయ స్వామి భక్త బృందానికి కొత్తపల్లి శ్రీకాంత్ మానస, కొలిపాక శ్రీను మంగవ్వ కుటుంబ సభ్యులు దాదాపు 20వేల రూపాయలు విలువచేసే పల్లకిని అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండ పురుషోత్తం,బుర్ర సంపత్ గౌడ్,కొత్తపల్లి శ్రీకాంత్,కొలిపాక పవన్,జనవేణి అనిల్,కొండ మల్లికార్జున్,కొలిపాక శ్రీనివాస్,దినేష్,శంకర్,చీమూర్తి నరసయ్య, రాజు,బండారి సాగర్,నవీన్, శ్రీనివాస్,మణిదీప్,సిద్దు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# దేశానికి రోల్ మోడల్ భూభారతి

- జూన్ 2 నుండి ప్రతి రెవెన్యూ గ్రామంలో సదస్సు - 6 వేల మంది సర్వేయర్లకు శిక్షణ
- భూ సమస్య పరిష్కారానికి ఒక రూపాయి చెల్లించాల్సిన అవసరం లేదు
- దరఖాస్తు కూడా ఉచితం - జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారి
- 20 లక్షల ఇల్లు కట్టాలనేది ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





కరీంనగర్ బ్యూరో, మే 20, (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక భూభారతి చట్టం దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం కరీంనగర్ జిల్లాలోని భూభారతి పైలట్ మండలం సైదాపూర్ లోని ఘనపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం అవగాహనా సదస్సుకు మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి కొత్త రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా సైదాపూర్ మండలాన్ని పైలట్ గా ఎంపిక చేసామని, ఇప్పటివరకు ఈ మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా 1600 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. న్యాయపరమైన సమస్యలన్నీ భూభారతి ద్వారా అధికారులు తప్పక త్వరలోనే పరిష్కరిస్తారని వివరించారు. 2020లో ధరణి చట్టం తెచ్చినప్పుడు రాష్ట్రవ్యాప్తంగా 9 లక్షల 20 వేల పైచిలుకు భూ సమస్యలు ఉండేవని తెలిపారు. చట్టంలో ఎలాంటి నిబంధనలూ లేకపోవడం వల్ల ఎక్కడి సమస్యలు అక్కడే ఉండేవని తెలిపారు.ధరణిలో చిన్నచిన్న పొరపాట్లను కూడా సవరించే అవకాశం లేకపోయిందని అన్నారు. ఎంతోమంది రైతులు న్యాయస్థానాల చుట్టూ తిరిగి అలిసిపోయారని అన్నారు. భూభారతి చట్టం ద్వారా తహసీల్దార్ స్థాయి నుండి సీసీఎల్ఏ వరకు పరిష్కారం లభించేలా నిబంధనలు పొందుపరిచామని వివరించారు.భూభారతిలో భాగంగా భూమి రిజిస్ట్రేషన్ చేసే సందర్భంలోనే సర్వే చేయించి ఆ మ్యాప్ ను పాస్ పుస్తకాలలో అప్లోడ్ చేస్తామని వివరించారు. ఈ మ్యాప్ వల్ల భావి తరాలకు ఇబ్బందులు ఉండబోవని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 6000 మంది సర్వేయర్లకు మూడు నెలల పాటు శిక్షణ ఇస్తున్నామని అన్నారు. మండలానికి ఆరు నుండి 8 మంది సర్వేయర్లు పనిచేయమన్నారని తెలిపారు. ఈనెల 27 నుండి సర్వేయర్లకు శిక్షణ ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో 256 మంది సర్వేయర్లు ఉండగా వీరి సంఖ్యను మొదటి విడతలో 1000 కి పెంచుతున్నామని తెలిపారు.జూన్ 2 నుండి ప్రతి రెవిన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి చొప్పున 10956 గ్రామాల్లో రెవిన్యూ అధికారులు విధులు నిర్వహించనున్నారని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు సరిహద్దు పంచాయతీలు కొలిక్కి వస్తాయని అన్నారు. ప్రతి భూమికి భూధార్ నెంబర్ వస్తుందని తెలిపారు.జూన్ 2 నుండి తహసీల్దార్ స్థాయి అధికారులు ప్రతి గ్రామానికి వస్తారని, భూ సమస్యల దరఖాస్తులు వారికి అందించాలని తెలిపారు. ఒక్క రూపాయి ఫీజు కూడా ఎవరికీ చెల్లించాల్సిన పనిలేదని, శాశ్వతంగా సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. దరఖాస్తు కూడా ఉచితంగా ఇస్తారని తెలిపారు. నలుగురు వ్యక్తులు నాలుగు గోడల మధ్య తయారుచేసిన ధరణి చట్టం వల్ల అనేక సమస్యలు వచ్చాయని అన్నారు. 18 రాష్ట్రాల్లో ఆరు నెలల పాటు పర్యటించి మంచి అంశాలను క్రోడీకరించి భూభారతి చట్టం రూపొందించామని, నియమ నిబంధనలు పొందుపరిచామని అన్నారు. ధరణి చట్టం దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తోందని వివరించారు. ఈ చట్టంలో అప్పీలుకు అవకాశం ఉన్నందున అధికారి న్యాయం చేయలేదని భావిస్తే పై స్థాయి అధికారులకు, సీసీఎల్ఏ కి అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి సమస్యకు ఈ చట్టంలో అవకాశం ఉందని, కోర్టుల చుట్టూ తిరగాల్సిన పనిలేదని తెలిపారు. ప్రతి పేదవాడికి గూడు ఉండాలన్న ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టామని, మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 80 వేల ఇండ్ల నిర్మాణం ప్రారంభమయ్యాయని తెలిపారు. 20 లక్షల ఇండ్లు కట్టాలనేది ప్రభుత్వ లక్ష్యమని, విడతల వారీగా ఈ లక్ష్యాన్ని నెరవేరుస్తామని అన్నారు. అప్పుల భారం ఉన్నా ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. రేషన్ ద్వారా సన్న బియ్యం, సన్నవడ్లకు బోనస్, ఇందిరమ్మ ఇల్లు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, 500 కే గ్యాస్ సిలిండర్, రాజీవ్ యువ వికాసం, ఇందిరా గిరిజల వికాసం వంటి ఎన్నో పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నో దశాబ్దాలుగా పోడు, ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న అర్హులైన వారందరికీ జూన్ 2న పట్టాలు ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో భూభారతి అవగాహన సదస్సులు నిర్వహించామని అన్నారు. సైదాపూర్ మండలంలో సుమారు 30 వేల ఎకరాల భూమి ఉండగా అందులో సుమారు 29వేల ఎకరాల సాగు భూమి ఉందని అన్నారు. అన్ని రకాల భూములు ఇక్కడ ఉన్నందున భూభారతి పైలట్ మండలం గా సైదాపూర్ ను ఎంపిక చేసామని తెలిపారు. అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించగా 410 దరఖాస్తులు ఇప్పటికే పరిష్కారం అయ్యాయని అన్నారు. ధరణిలో సవరణలకు వెసులుబాటు లేని కారణంగా అనేక సమస్యలు ఉండేవని తెలిపారు. జూన్ 2 నుండి నిర్వహించే రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమానంతరం భూభారతిలో పరిష్కరించిన దరఖాస్తులకు సంబంధించిన ఉత్తర్వులు అందజేశారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఖవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములకు పట్టాలి ఇవ్వాలి

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మార్చి 20

గత 30 ఏళ్లుగా దళితులు దున్నుకుంటున్న ప్రభుత్వ భూములకు గుంట నుండి రెండు ఎకరాల వరకు ధరణిలో పట్టాదారు పాసు బుక్కు ఇవ్వాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మధు జిల్లా కన్వీనర్ లంక సదయ్యలు మంగళవారం రోజున రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు లకు మంగళవారం రోజున వినతి పత్రం అందజేశారు



## పాపయ్యపల్లిలో వైభవంగా హనుమాన్ శోభయాత్ర



జమ్మికుంట,మే20( ప్రజాజ్యోతి): జమ్మికుంట మండలం పాపయ్యపల్లి లో హనుమాన్ శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అభయాంజనేయ స్వామి దేవస్థానంలో స్వామి వారికి గణపతి పూజ పుణ్యా వచనం కల్వ పూజ నిర్వహించి హనుమాన్ స్వామివారిని రథంపై ప్రతిష్టించి గ్రామ పురవీధుల గుండా జై శ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో ఈ శోభ యాత్రను నిర్వహించారు. గ్రామంలో గత ఐదు సంవత్సరాల నుండి శ్రీ అభయాంజనేయ స్వామి శోభయాత్రను నిర్వహిస్తారు.. మండల దీక్ష, అర్ధ మండల దీక్ష వేసుకొని ఎంతో నిష్ఠ నియమాలు పాటిస్తూ కఠోర దీక్ష చేస్తూ ఈ శోభాయాత్రను నిర్వహించడం జరుగుతుందని గ్రామంలోని పాడిపంట గొడ్డు గోదాతో తులతూగుతూ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలాధారణ స్వాములు గుండెకారి మధు ,నరసింగరావు, శంకర్ ,హరీష్, మనోహర్రావ్, శివ, రాకేష్, పవన్ ,నాగరాజు, నరేష్, అనిల్ ,వినోద్, తో పాటు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డీ.ఈ.ఈ.టి ద్వారా వచ్చే అవకాశాలను యువత పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మే -20

డీ.ఈ.ఈ.టి (డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ) ద్వారా వచ్చే అవకాశాలను యువత పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డీ.ఈ.ఈ.టి పని తీరు పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు అందించే పరిశ్రమలు, వివిధ వాణిజ్య సంస్థలకు నిరుద్యోగులకు వారధిగా పనిచేసేందుకు ప్రభుత్వం డీ.ఈ.ఈ.టి (డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ) ను ఏర్పాటు చేసిందని అన్నారు. మన పెద్దపల్లి జిల్లాలో డీ.ఈ.ఈ.టి ప్లాట్ ఫారం పై 1810 మంది యువత ఉపాధి అవకాశాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పొందేందుకు డీ.ఈ.ఈ.టి చాలా ఉపయోగపడుతుందని, జిల్లాలోని నిరుద్యోగ యువత ఇందులో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకుని అవకాశాలను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో డీ.ఈ.ఈ.టీ పట్ల విస్తృత ప్రచారం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. డీ.ఈ.ఈ.టి ప్లాట్ ఫారం ద్వారా యువతకు ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు లభిస్తాయని, వారి నైపుణ్యాల ఆధారంగా అర్హత గల ఉద్యోగాన్ని , నైపుణ్యాలను పెంచుకునేందుకు శిక్షణ సంస్థల సమాచారాన్ని , విద్యార్థులకు ఇంటర్న్ షిప్ అప్రెంటిషిప్ లకు సంబంధించిన సమాచారం అందుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్,డి. ఆర్. డి. ఓ. కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## దుద్దిల్ల కుటుంబాన్ని విమర్శించే నైతిక హక్కు పుట్ట మధుకు లేదు..

**ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు**



**ముత్తారం మే ,20 (ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రోజు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి సభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజీ పాషా మాట్లాడారు. పుట్ట మధుకు రాజకీయ భవిష్యత్తు ఇచ్చింది దుదిల్ల కుటుంబం అది మర్చిపోయి మతిభ్రమించి మాట్లాడుతున్నావ్ ప్రోటోకాల్ గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదు దళితుల గురించి నువ్వు మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లిచినట్టే ఉంటుంది నీవు అధికారంలో ఉండంగా ఎంతమంది దళితులపై దాడులు జరిగినాయో అప్పుడే మర్చిపోయావా అధికారం కోల్పోయిన తర్వాత జనాలు నిన్ను మర్చిపోయిన సందర్భంలో నీవు మతిభ్రమించి మాట్లాడుతూన్నవ్ అని విమర్శించారు. పుట్ట మధు కనీసం సోషల్ మీడియాలో నైనా ఉండాలి లేకపోతే నన్ను జనాలు మర్చిపోతారని భయంతోనే దుదిల్ల కుటుంబం పై అసత్య ఆరోపణలు చేస్తున్నవని అన్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీమతి శైలజ రామయ్య గత ప్రభుత్వంలోపది సంవత్సరాలు ఎంత నిబద్ధతతో పనిచేశారు ఎలాంటి చిన్న ఆరోపణ లేకుండా మహొన్నతమైన వ్యక్తిపై ఆరోపణ చేయడం నీ అవివేకం వారిని విమర్శిస్తే స్థాయి కూడా నీది కాదు అని అన్నారు. మంతిని నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలుపుతున్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రియతమ నాయకులు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేసే అభివృద్ధిని ఓర్వలేక ప్రజల్లో కనుమరుగైతనని భయంతోనే మాట్లాడుతున్నావు అని తెలిపారు. శ్రీనుబాబు పై కూడా విమర్శ చేస్తున్నావ్ శ్రీను బాబు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి హాస్పటల్ గాని ఇంకా ఏ అవసరాలు పడినా ఫోను చేసిన వెంటనే పనులు చేస్తున్నటువంటి నాయకులు శీను బాబు ప్రజల్లో మమేకమైతున్నారని గమనించి దుదిల్ల కుటుంబం ప్రజా సేవకు అంకితమవుతున్నారు అని తట్టుకోలేక మతిభ్రమించిన వ్యక్తిలాగా మాట్లాడుతున్నవని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్ ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు అనుము సమ్మయ్య, ఓడేడు గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి చంద్రమౌళి.మాజీ సర్పంచులు రజిత రఫీ రాపల్లి రామన్న సంపత్ రావు తాటిపాముల శంకర్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## అంజన్న ఆలయానికి 2079 ఫీట్ల మ్యాట్ బహూకరణ

మల్యాల (మే 20) ప్రజా జ్యోతి:కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ ప్రాంతం చెందిన పలువు స్నేహితులు మ్యాట్ (కార్పెట్) బహూకరించారు. దాదాపుగా 2.5 లక్షలతో కొనుగోలు చేసిన 2079 ఫీట్ల మ్యాట్ ను మంగళవారం ఆలయ ఈవో శ్రీకాంత్ రావుకు అందజేశారు. ఇటీవల కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనానికి వచ్చిన భక్తుల ఇబ్బందులను దృష్ట్యా మ్యాట్ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూదన్ గౌడ్, డీఈ రఘునందన్, నాట్ డోనర్లు వెంకట సాయినాథ్, వరుణ్, రాజేశ్, పురుషోత్తం రెడ్డి, వెంకట్ నాయక్, కరీంనగర్ మాజీ కోఆప్షన్ నెంబర్ జమీల్, తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కరి "దూరం" ఇద్దరినీ చేరువ చేసింది

**కొలనూరు లో అన్నదమ్ముల ఆత్మీయ కలయిక**

**కొనరావుపేట:మే.20(ప్రజా జ్యోతి)**



మానవ సంబంధాలలో ప్రేమకు, రక్తబంధానికి ఎటువంటి పరిమితులు లేవని నిరూపించిన ఘటన మండలంలోని కొలనూరు గ్రామంలో జరిగింది. చిన్న చిన్న అభిప్రాయ భేదాలతో పలకరింపులకు దూరమైన స్వంత అన్నదమ్ములను బంధువు మరణం కలిపింది. వివరాల్లోకి వెళితే కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన మామిండ్ల నాగయ్య , మామిండ్ల రామయ్య స్వంత అన్నదమ్ములు. ఇద్దరికీ 64 సంవత్సరాల కు పైగా వయస్సు ఉంటుంది. చిన్న చిన్న అభిప్రాయ భేదాల వల్ల, ఒకే గ్రామంలో ఉంటున్న దశాబ్ద కాలంగా ఒకరికొకరు మాట్లాడుకోవడం లేదు. వృద్ధాప్యానికి చేరువైన రక్తం పంచుకుని పుట్టిన అన్నదమ్ములు మాట్లాడుకోక పోవడం మామిండ్ల నాగయ్య కుమారుడు శ్రీనివాస్ ను కలిచివేసింది. ఎలాగైనా ఇద్దరినీ కలపాలని శ్రీనివాస్ ప్రయత్నాలు చేస్తున్నాడు. కానీ సఫలం కాలేకపోయారు. ఇదిలా ఉండగా మామిండ్ల నాగయ్య %-% రామయ్య ల మేనల్లుడు కూన తిరుపతి నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. ఈ నెల 18 న పిట్టకు పెట్టే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంకు మామిండ్ల నాగయ్య , మామిండ్ల రామయ్య లు ఇద్దరూ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏదో ఒక విధంగా ఇద్దరినీ కలపాలని మామిండ్ల శ్రీనివాస్ భావించారు. సోదరులు మామిండ్ల అంజయ్య, శ్రీనివాస్, మామిండ్ల రాజు, తిరుపతి, ఇతర బంధువులకు చెప్పడంతో వారు సహకారం అందించారు. మామిండ్ల నాగయ్య %-% రామయ్య లు ఇద్దరినీ ఒక చెంతకు చేర్చి బంధాల ప్రాధాన్యత వివరించారు. ఇద్దరూ చెమర్చిన కళ్లతో ఆలింగనం చేసుకున్నారు. ఆత్మీయంగా పలకరించుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు. కూన తిరుపతి మరణం తిరిగి కలిపిన బంధం అంటూ ఇరువురి కలయికను బంధువులు సెలెబ్రేట్ చేసుకున్నారు.ఈ సంఘటన కుటుంబ ఐక్యతకు ప్రతీకగా సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశమైంది. అన్నదమ్ముల కలయికను నెటిజన్ లు స్వాగతిస్తున్నారు.

# నైపుణ్యం కలిగిన యువతే రాష్ట్రాభివృద్ధికి బలం

**- స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభించిన మంత్రి**

**- మంథనిని అభివృద్ధి హబ్‌గా తీర్చిదిద్దుతున్న మంత్రి శ్రీధర్ బాబు**

**రామగిరి, మే 20 (ప్రజాజ్యోతి):**



"నైపుణ్యం కలిగిన యువతే రాష్ట్రాభివృద్ధికి బలం" అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ.శ్రీధర్ బాబు అన్నారు. మంథని నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తూ, యువత భవిష్యత్తుకు స్థిరమైన దారితీసే నాయకుడిగా మంత్రి శ్రీధర్ బాబు నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని ఎం.వి.టి.సి వద్ద సింగరేణి సంస్థ సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటైన స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. "నైపుణ్యం కలిగిన యువతే రాష్ట్రాభివృద్ధికి బలం" అని శ్రీధర్ బాబు తెలిపారు. యువతలో వృత్తి నైపుణ్యాన్ని పెంచి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న ముందడుగు ప్రశంసనీయమన్నారు. ఈ శిక్షణ కేంద్రంలో 38 రకాల కోర్సులలో శిక్షణ కల్పించబడుతుందని వెల్లడించారు. అలాగే త్వరలో రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సర్వే నిర్వహించనున్నట్టు చెప్పారు. దీనివల్ల నిరుద్యోగ యువతలో ఉన్న నైపుణ్యాల ఆధారంగా వారికి తగిన ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

**మంథనిలో అభివృద్ధి కార్యక్రమాల వేగం పెరుగుతోంది:**

శ్రీధర్ బాబు నేతృత్వంలో మంథనిలో మౌలిక సదుపాయాల అభివృద్ధితోపాటు విద్య, వైద్య, పారిశ్రామిక రంగాల్లో గణనీయమైన పురోగతి నమోదవుతోంది. ఇప్పటికే పలు రహదారుల విస్తరణ, తాగునీటి ప్రాజెక్టులు, ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి పనులు చేపట్టారు. ఇప్పుడు నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా ఉపాధి కేంద్రిత అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. "సర్టిఫికెట్ కోసం కాదు, నిజమైన నైపుణ్యం కోసం శిక్షణ పొందండి" అని యువతకు ఆయన సూచించారు. మంథనిలో యువతకు శిక్షణతో పాటు, స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కేంద్రాన్ని సింగరేణి సంస్థ కళాశాల స్థాయికి అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ సురేష్, సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గన్నీబ్యాగుల సమస్య లేకుండా చూడాలి

**ధరూర్, మే 20**

రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని, కేంద్రాలలో సరిపడా గన్నీ బ్యాగులను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ నరసింగరావు సూచించారు. మంగళవారం మండలంలోని భీంపురం, రేవులప ల్లి, గార్లపాడు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ రైతులకు కల్పిస్తున్న సదుపాయాలు, సెంటర్ నిర్వహణ తదితర విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం బుక్స్ వెరిఫికే షన్, ట్యాబ్ ఎంట్రీ గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏపీఎం శోభారా ణి, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.



# దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టాం

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**పెద్దల చట్టం ధరణి, పేదల చట్టం భూ భారతి**

**ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే లక్ష్యంగా భూ భారతి చట్టం**

**ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామంలో భూ భారతి చట్టం పై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న మంత్రి పొంగులేటి**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), మే 20 :**
దేశానికి ఆదర్శంగా ప్రభుత్వ రూపొందించిన భూ భారతి చట్టం నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి , ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం - 2025 పై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్ %డ%పబ్లిక్ రిలేషన్స్) హర్కర వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ టి.భాను ప్రసాద్ రావు లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వ పెద్దలు స్వార్థ పూరితంగా నాలుగు గోడల మధ్య ఎవరి అభిప్రాయాలు తెలుసుకోకుండా ధరణి చట్టం తయారు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం దేశంలోనే 18 రాష్ట్రాల్లోనే 20 చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి వేల మంది ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని వారి కోరిక మేరకు భూ భారతి చట్టం తయారు చేశామని అన్నారు. రాష్ట్రంలోనే ప్రతి రైతుకు భరోసా భద్రత కల్పించాలని ఎన్నో రాత్రులు శ్రమించి, మేధావులతో చర్చించి, ఒక్క రోజు ఆలస్యం జరిగిన పేదలకు మంచి జరగాలనే తపనతో భూ భారతి చట్టాన్ని తయారు చేశామని తెలిపారు. భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండే విధంగా భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని, దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందని అన్నారు. గత ప్రభుత్వం ధరణి చట్టం తెచ్చి 3 సంవత్సరాలు గడిచిన రూల్స్ తీసుకుని రాలేదని, తమ ప్రభుత్వం భూ భారతి చట్టం రూల్స్ ప్రవేశపెట్టిందని, ఈ నిబంధనల ప్రకారం సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు. పెండింగ్ ఉన్న సాదా బైనామా చట్టం సమస్యలకు భూ భారతి ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం సాదా బైనమా దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ధరణి చట్టంలో సాదా బైనమా గురించి అసలు పెట్టలేదని అన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను, వీఆర్ఏ, వీఆర్ఓ వ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చారని, ప్రజా ప్రభుత్వంలో గ్రామానికి ఒక రెవెన్యూ అధికారమే జూన్ 2 నాటికి నియమిస్తామని, ప్రతి సంవత్సరం రెవెన్యూ రికార్డు మాన్యువల్ గా రాసి గ్రామంలో నోటీసు బోర్డుపై అతికిస్తామని మంత్రి తెలిపారు.భూ సరిహద్దులతో పాటు భూమి కొలతలు పూర్తిగా వండే విధంగా రిజిస్ట్రేషన్ వ్యవస్థలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు. కర్ణాటక రాష్ట్రం విధానాలను ఆలోచరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాలలో 6 వేల లైసెన్స్ ప్రైవేటు సర్వేయర్లను ఏర్పాటు చేస్తున్నామని , వీరికి మరో వారం రోజులలో శిక్షణ ప్రారంభం అవుతుందని అన్నారు. తమ భూములు ధరణి వల్ల ఇంకా తమ పేరిట నమోదు కాలేదని అనేక మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ధరణి చట్టం వల్ల ప్రజలు అధికారుల వద్దకు వెళ్లాల్సి ఉండేదని, కానీ భూ భారతి చట్టం వల్ల ప్రజల వద్దకే అధికారులు వారి వారి గ్రామాలకు వచ్చి ఒక్క రూపాయి తీసుకోకుండా భూ సమస్యలను పరిష్కరిస్తారని మంత్రి తెలిపారు. కోర్టులలో లేని ప్రతి భూ సమస్య పరిష్కరించడమే భూ భారతి ముఖ్య ఉద్దేశం అన్నారు. ఎవరి పేరుతో ఎంత భూమి ఉందో అది వారికే చెందేలా చూస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్ సమావేశం నిర్వహించి భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించాలని స్పష్టంగా చెప్పారని, మొదటగా ప్రతి జిల్లాలో ఒక మండలం పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్నామని, జూన్ రెండు లోపు ఎంపిక చేసిన పైలెట్ మండలాలోని భూ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. గతంలో ధరణి వ్యవస్థలో ఏదైనా సమస్య వస్తే కోర్టు వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు 5 అంచెల వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు.సిసిఎల్ఏ స్థాయిలో న్యాయం జరగకపోతే ప్రజలు కొత్తగా ఏర్పడిన ట్రిబ్యునల్ సంప్రదించ వచ్చని, రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన ట్రిబ్యునల్ లను ఏర్పాటు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ప్రతి మండలం ప్రతి రెవెన్యూ గ్రామానికి ఇదే పద్ధతిలో అధికారుల రైతులు వద్దకు వస్తారని, రైతుకు ఎటువంటి సమస్య లేకుండా పూర్తి భద్రత కల్పిస్తామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని, తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టాన్ని రాజకీయాల కతీతంగా అందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిధి 10 లక్షల పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 20 వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు 2 లక్షల రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్, రైతు భరోసా, డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీల పెంపు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పేదల కోసం అమలు చేశామని అన్నారు. అర్హులందరికీ త్వరలోనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని అన్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్యా అందించేందుకు సమీకృత గురుకులాలను నిర్మిస్తున్నామని అన్నారు.యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. గిరిజనులకు ఉన్న పోడు భూములను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని 12 వేల 600 కోట్లతో చేపట్టిందని అన్నారురాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి వర్యులు డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ, గతంలో సాగు నీరు కోసం రైతులు పడే ఇబ్బందులకు ప్రతి రోజూ ముందు ఉండి పోరాటం చేసిన నాయకులు నేడు ప్రజాప్రతినిధిగా ఉండటం సంతోషంగా ఉందని అన్నారు. ఎస్సారెస్పీ డీ 83,డీ86 కాల్వల క్రింద పూర్తి స్థాయి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడంలో స్థానిక ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించారని అన్నారు. సుల్తానాబాద్, పెద్దపల్లి బైపాస్ రోడ్డు పనులు టెండర్లు పూర్తవుతున్నాయని, త్వరలో పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కృత నిశ్చయంతో ఎమ్మెల్యే పని చేస్తున్నారని తెలిపారు.భారతదేశ సరిహద్దుల అంశంలో రాజకీయాలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణంగా తమ మద్దతు అందిస్తామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. గతంలో ఇందిరా గాంధీ అమెరికా నాయకత్వం ఎదిరించి పాకిస్థాన్ ను యుద్ధంలో చిత్తు చేసి ప్రత్యేకంగా బంగ్లాదేశ్ దేశాన్ని సృష్టించామని, నేడు అమెరికా ఒత్తిడికి తలోగ్గి రాజీపడటం దురదృష్టకరమని మంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల లోగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించామని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పేదలకు రాజకీయాలకు అతీతంగా అమలు చేస్తున్నామని అన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా 57 వేల ఖాళీలను సంవత్సర కాలంలో ప్రజా ప్రభుత్వం భర్తి చేసిందని అన్నారు. గత 10 సంవత్సరాల కాలంగా గత ప్రభుత్వం అసలు గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించ లేక పోయిందని అన్నారు. రైతులకు 2 లక్షల పంట రుణ మాఫీ, సన్న రకం వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయలు బోనస్ , రైతు కూలీలకు 12 వేల రూపాయల ఆర్థిక సహాయం, రైతు భరోసా వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ధరణి సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొని వచ్చిందని అన్నారు. గతంలో ఎటువంటి సమస్యలు ఉన్న కోర్టు వెళ్లాల్సిన ఉండేదని, నేడు భూ సమస్యల పరిష్కారానికి తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు అంచెలంచెలుగా వ్యవస్థను ఏర్పాటు చేశామని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ సమస్యలు శాశ్వత పరిష్కారం చేసే దిశగా అంబేద్కర్ జయంతి నాడు ప్రభుత్వం భూ భారతి పోర్టల్ ప్రారంభించిందని, ఈ చట్టంపై సందేహాల నివృత్తి కోసం మండల కేంద్రాలలో అవగాహన సమావేశాలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు.మన పెద్దపల్లి జిల్లాలో ఎలిగేడు మండలం పైలెట్ గా ఎంపిక చేసి రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నామని, తహసిల్దార్ అధికారి నేతృత్వంలో 2 బృందాలను ఏర్పాటు చేసి గ్రామాలలో ప్రజల దగ్గర నుంచి భూ సమస్యలపై ఇప్పటి వరకు 11 గ్రామాలలో దాదాపు 1000 దరఖాస్తులు స్వీకరించి 132 దరఖాస్తులు పరిష్కరించామని అన్నారు. మే 30 నాటికి క్షేత్రస్థాయిలో తనిఖీలు పూర్తిచేసి వచ్చిన ప్రతి భూ సమస్య దరఖాస్తు పరిష్కారం దిశగా పక్కా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద 1950 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, వీటిలో 700 ఇండ్ల వరకు బేస్మెంట్ స్థాయి నిర్మాణం జరిగిందని, ప్రతి సోమవారం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నిధులు విడుదల చేస్తుందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, వాటి పరిష్కారమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొని వచ్చిందని అన్నారు. గతంలో ధాన్యం కొనుగోలు పేరుతో రైతులకు చాలా నష్టం జరిగిందని అన్నారు. నేడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంవత్సరానికి దాదాపు కోటి మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. మన పెద్దపల్లి జిల్లాలో గత పాలకుల హయాంలో లక్షా 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా నేడు ప్రజా ప్రభుత్వంలో 2023-24 లో 2 లక్షల 58 వేల 502 మెట్రిక్ టన్నుల, 2024-25 లో 2 లక్షల 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని అన్నారు.పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలోనే రైతులకు ముందస్తుగా 48 గంటల్లో ధాన్యం డబ్బులు చెల్లింపు చేశామని , దీనికి కృషి చేసిన కలెక్టర్ , జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం విస్మరించిన పేదలకు నేడు ఇందిరమ్మ ఇండ్ల ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ధూళికట్ట,ముప్పిరి తోట ,రాముల పల్లె నారాయణపూర్, కొత్తపల్లి, సుగ్లాంపల్లి గ్రామాలను కలుపుతూ రాజీవ్ రహదారి వరకు 12 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు మంజూరు చేశామని, రాబోయే 15 రోజులలో వీటి పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. ఎలిగేడు మండలానికి నూతన పోలీస్ స్టేషన్ మంజూరు చేసుకున్నామని, 15 రోజులలో వీటి ప్రారంభానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, మంత్రులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారం దిశగా ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పని చేస్తున్నారని తెలిపారు. రామగుండం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని, నగరానికి అదనంగా మరో తహసిల్దార్ కార్యాలయం మంజూరు చేయాలని, అంతర్గాం కాందిశీకులు సమస్య పరిష్కారం చేయాలని, జెన్కో సింగరేణి తరపున గతంలో 18 వేల పట్టాలు పంపిణీ చేశామని , మరో 17 వేల పట్టాలు పెండింగ్ లో ఉన్నాయని , వీటి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం రైతు సదస్సులో పాల్గొన్న పలువురు రైతులు తమ భూ సమస్యలను రెవెన్యూ శాఖ మంత్రి పరిష్కరించాలని కోరారు ఎలిగేడు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేసిన 150 మంది లబ్ధిదారులకు మంత్రుల చేతుల మీదుగా మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య గౌడ్, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప, అదనపు కలెక్టర్ డి.వేణు, రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, తహసిల్దార్ బషీరుద్దీన్, మార్కెట్ చైర్మన్ లు సంజీవ్, తిరుపతి రెడ్డి రైతులు , ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల ( మే 20 )ప్రజా జ్యోతి: మండల కేంద్రంలోని పలు గ్రామాలకు చెందిన 38 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ మునేందర్.,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి,ముత్యంపేట పేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, మల్యాల తక్కలపల్లి సింగల్ విండో చైర్మన్ లు ముత్యాల రామలింగారెడ్డి, తొట్ల చంద్రశేఖర్ కాంగ్రెస్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి, ముత్యం శంకర్ గౌడ్, శనిగారపు తిరుపతి ,కంచర్ల లక్ష్మణ చారి, నేరెళ్ల సతీష్ రెడ్డి, దిండు ప్రవీణ్ కుమార్, మ్యాక లక్ష్మణ్ ,శ్రీ కోటి శ్రీకాంత్, ముప్పారపు సాగర్ ,మరాటి గంగారెడ్డి ,కటకం వినయ్, నక్క అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల కు చెందిన ముహమ్మద్ ముజాహిద్ సమాజ్‌వాదీ పార్టీలో చేరిక

**- తెలంగాణ స్టేట్ సెక్రటరీగా నియామకం**

కోరుట్ల మే 20 ప్రజాజ్యోతి ప్రతినిధి



తెలంగాణలో ప్రముఖ సామాజిక కార్యకర్త ముహమ్మద్ ముజాహిద్ సమాజ్‌వాదీ పార్టీలో అధికారికంగా చేరారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎస్. సింహాద్రి సమక్షంలో పార్టీ కండువా కప్పి, నియామక పత్రాన్ని అందజేస్తూ ముజాహిద్ నీ ఆహ్వానించారు. ఆయనను పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ కీలక బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా ముజాహిద్ మాట్లాడుతూ,ఇది కేవలం ఒక పదవి కాదు, ఒక ఉద్యమం ప్రారంభం, అని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, మైనారిటీ హక్కుల కోసం తన పోరాటాన్ని రాజకీయ వేదికపై కొనసాగించేందుకు సమాజ్‌వాదీ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు.అఖిలేష్ యాదవ్ నాయకత్వంపై గాఢ విశ్వాసం వ్యక్తం చేసిన ముజాహిద్, ఆయన విద్య, నిజాయితీ, ప్రజల పట్ల నిబద్ధత స్ఫూర్తిదాయకమని కొనియాడారు. మతపరమైన విభజనలు పెరుగుతున్న ఈ కాలంలో వాస్తవ సమస్యలపై పోరాడే పార్టీగా సమాజ్‌వాదీ పార్టీ నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ పార్టీ ఓటు అడిగే పార్టీ కాదు %-% బాధలను పంచుకునే పార్టీ, అంటూ ఆయన స్పష్టం చేశారు. ముస్లింలు, దళితులు, పేదలు, యువత ఇవాళ రాజకీయాల వల్ల మోసపోతున్న పరిస్థితిని ఆయన తీవ్రంగా విమర్శించారు. మైనారిటీలకు స్వరాజ్యం వచ్చినా స్వాభిమానం రాలేదని వేదన వ్యక్తం చేశారు.ముజాహిద్ చేరికతో సమాజ్‌వాదీ పార్టీలో తెలంగాణలో నూతన శక్తి, నూతన ఆశాజ్యోతి ప్రవేశించిందని పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశాయి. యువతలో చైతన్యం నింపే నాయకుడిగా, సమానత్వం, శాంతి, అభివృద్ధి లక్ష్యాలపై ఆయన తన పోరాటాన్ని కొనసాగించనున్నారు. ఇప్పుడు మార్పు అవసరం. ఇది మా మాట కాదు ం ఇది ప్రజల నిస్సంశయ అవసరం. ప్రతి పౌరుడు ఈ ఉద్యమంలో భాగస్వామిగా మారాలి, అని ముజాహిద్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# నైపుణ్య అభివృద్ధి శిక్షణతో ఉపాధి అవకాశాలు పెంపు

**రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు**

**త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ సర్వే నిర్వహణ**

**సింగరేణి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), మే-20: వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మాత్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.మంగళవారం రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని ఎం.వి.టీ.సి నందు సింగరేణి సంస్థ సి.ఎస్.ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ (నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం)ను రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ జె.అరుణశ్రీ, రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ నిరుద్యోగ యువతీ యువకులలో వృత్తి నైపుణ్యత పెంచి, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం వివిధ ఏరియాలలో ఇలాంటి శిక్షణా కేంద్రాలు నిర్వహిస్తుందన్నారు. ఈ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా సుమారు 38 కోర్సులలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వబడుతుందని, అలాంటి శిక్షణా కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు. శిక్షణ పొందే అభ్యర్థులు సర్టిఫికెట్ కోసమే కాకుండా, పూర్తిస్థాయిలో శిక్షణ పొంది నిజమైన నైపుణ్యాన్ని సాధించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిందని అన్నారు.రాష్ట్రంలో త్వరలో స్కిల్ సర్వే నిర్వహించి, నిరుద్యోగులకు వివిధ విభాగాలలో ఉన్నటువంటి నైపుణ్యత ఆధారంగా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సింగరేణి యాజమాన్యం ఈ నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రాన్ని ఒక కళాశాలగా అభివృద్ధి చేసి, ఇక్కడి నుండే నియామకాలు చేపట్టే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. సురేష్, హెచ్.ఆర్.డి. విభాగం జనరల్ మేనేజర్ గుంజపడుగు రఘుపతి, రామగుండం-1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, గుర్తింపు సంఘం ప్రధాన కార్యదర్శి కె.రాజ్ కుమార్, ప్రాతినిధ్య సంఘ నాయకులు కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి పి.నరసింహులు, ఎస్వోటుజిఎం బి.వి.సత్యనారాయణ, వివిధ గనుల,విభాగాల అధిపతులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను తక్షణమే అమలు చేయాలి



మెట్ పల్లి ప్రతినిధి, మే 20, ప్రజా జ్యోతి: ఏఐటీయూసీ, ఐఎఫ్టియు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం దేశవ్యాప్త సమ్మె వాయిదా పడినందుకు అన్ని కార్మిక సంఘాల పిలుపుమేరకు నిరసన కార్యక్రమము లో భాగంగా మున్సిపల్ కార్మికులు, హమాలీ కార్మికులు, బీడీ కార్మికులు, రైతు కూలీలతో కలిసి ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటియుసి, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు ఎండి ఉస్మాన్, చింత భూమేశ్వర్, మాట్లాడారు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులకున్న 44 కార్మికుల చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులుగా చేసినారు 8 గంటల పని దినాలను కాకుండా రోజుకు 12 గంటలు పని చేయాలని కేంద్ర ప్రభుత్వం యాజమాన్యాలకు వత్తాసు పలుకుతుంది దీని వలన కార్మికులకు నష్టం జరుగుతుందని అన్నారు దేశంలో ఒక పక్కా నిరుద్యోగం పెరుగుతుంటే ఉపాధి పెరుగుదల 1.5 శాతం మాత్రమే అంటే దేశంలో నిరుద్యోగ భూతం ఎంత దారుణంగా కారాల నృత్యం చేస్తుందో ఊహించుకోవచ్చు పురుష కార్మికులు రోజుకు 242 రూపాయల వరకే సంపాదిస్తున్నారు మహిళా కార్మికులు 159 రూపాయల వరకే సంపాదిస్తున్నారు అని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఈరోజు మెట్టుపల్లి పట్టణంలో ఏఐటియుసి, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అన్ని కార్మిక సంఘాలు ఏఐటీయూసీ, ఐఎఫ్టీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## టీబీ ముక్త్ అభియాన్ భారత్

మెట్ పల్లి ప్రతినిధి, మే 20, ప్రజా జ్యోతి: టి బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం 100 రోజుల కార్యాచరణ భాగంగా మండలంలోని మెట్ల చిట్టాపూర్ గ్రామంలో మండల వైద్యాధికారి డాక్టర్ అంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాంప్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అంజిత్ రెడ్డి, ఆంజనేయులు మాట్లాడుతూ క్షయ అనుమానితులను ఇక్కడే పరీక్షించి ఎక్స్ రేలు కూడా నిర్వహించి ఫలితాలు వెంటనే తెలుపుతున్నాము అని చెప్పినారు. వీరిలో ఎక్కువగా 60 సంవత్సరములు పైబడిన వృద్ధులు పొగ తాగే వారు ఆల్కహాల్ సేవించేవారు పొగాకు తినేవారు డయాబెటిస్ ఉన్నవారు. పూర్వం టీబీ మందుల వాడిన వారు, వారి సన్నిహితులకు పరీక్షలు నిర్వహించి రోగనిర్ధారణ అయితే ఉచిత మందులతో పాటు పోషణ బత్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . టీబీ నాట్ కోరుట్ల కు 93 శాంపిల్స్ పంపించనైనది 100 రోజుల కార్యాచరణ లో అన్ని సబ్ సెంటర్స్ కవర్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అంజిత్ రెడ్డి.సీనియర్ టి బి ట్రీట్మెంట్ సూపర్వైజర్ ఆంజనేయులు, అఖిల , సూపర్వైజర్ ప్రభావతి, అచ్యుత్ రావు, ల్యాబ్ టెక్నిషన్ సతీష్ , ఏ ఎన్ ఎం ప్రియదర్శిని, ఆశ కార్యకర్తలు, నీరజ, మంజుల, మమత,వాణి, పాల్గొన్నారు.



# కొండగట్టు అంజన్నకు భద్రాచలం పట్టు వస్త్రాలు

## పెద్ద హనుమాన్ జయంతికి ముస్తాబైన కొండగట్టు





**మల్యాల (మే 20) ప్రజా జ్యోతి:**
హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా భద్రాచలం రాముల వారి చెంత నుంచి పట్టు వస్త్రాలు కొండగట్టు అంజన్నకు ప్రభుత్వం తరఫున స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం సమర్పించారు. హనుమాన్ పెద్ద జయంతినీ పురస్కరించుకొని మంగళవారం మొదలుకొనీ మూడు రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయి. హనుమాన్ పెద్ద జయంతి వేడుకలకు ఆలయం ముస్తాబైంది. ఈ వేడుకలకు తెలంగాణతో పాటు మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ నుంచి సుమారు మూడు లక్షల మంది హనుమాన్ దీక్షాదారులు, భక్తులు రానున్నారని ఆలయ అధికారులు అంచనా వేశారు. ఇందుకు తగ్గట్లుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

### యాగశాల శుద్ధితో ఉత్సవాలు ప్రారంభం

హనుమంతుడు జన్మించిన పూర్వాభాద్ర నక్షత్రం ప్రకారం ప్రతి సంవత్సరం కొండగట్టులో జయంతి వేడుకలు నిర్వహిస్తుంటారు. మంగళవారం ఉదయం యాగశాల శుద్ధి చేసి ఉత్సవాలకు అంకురార్పణ చేసి ఉత్సవాన్ని ప్రారంభించారు. ఉత్సవమూర్తులను పల్లకి ద్వారా ఊరేగించి యాగశాల వర్ధ కు తీసుకువెళ్లారు. ఈ క్రమంలో కళాకారులను నృత్యాలు డప్పు డోలు సన్నాయి వాయిద్యాల నడుమ భద్రాచలం నుండి వచ్చిన పట్టు వస్త్రాలను తీసుకువెళ్లే ఘట్టాన్ని భక్తులు కర్నూల్లో పండుగ తిలకించారు. మొదటి రోజున అఖండ దీపారాధన, రక్షాబంధనము, రుత్విక్‌వరణం, దేవతాహ్వానం, అగ్ని ప్రతిష్ఠ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. రెండో రోజైన బుధవారం హోమం, నవగ్రహ ఆరాధన, సుందరకాండ పారాయణం, ప్రత్యేక అభిషేకాలు, సహస్రనామార్చన, మహా నివేదన, మంత్రపుష్పం నిర్వహించనున్నారు. చివరి రోజైన గురువారం తిరుమంజనం, ద్రవిడ ప్రబంధ పారాయణం, శ్రీ స్వామివారికి పంచామృత అభిషేకం, సహస్ర నాగవల్లి అర్చన, తులసి అర్చన హోమం నిర్వహిస్తారు. ఈ రోజుతో ఉత్సవాలు ముగియనున్నాయి.

### రద్దీకి అనుగుణంగా ప్రత్యేక ఏర్పాట్లు

మూడు రోజుల పాటు జరిగే జయంతి హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలకు సుమారుగా మూడు లక్షల మంది భక్తులు హాజరుకానున్నట్లు ఆలయ అధికారులు వేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున చలువ పందిళ్లు వేయడంతో పాటు మొబైల్ వాటర్ ట్యాంక్ లతో తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. ఆలయ సమీపంలోని వై జంక్షన్ నుంచి తొలిసారిగా సీలింగ్ టెంట్లు వేశారు. గుట్టపైన కోనేరులోకి, ఇతర అవసరాలకు 50 లక్షల లీటర్ల నీటిని అందుబాటులో ఉంచేలా మిషన్ భగీరథ ఆఫీసర్లు చర్యలు చేపట్టారు.
కొండగట్టుపైకి వచ్చే భక్తుల కోసం మూడు రోజుల పాటు ఉచితంగా ఆర్టీసీ బస్సులు నడపనున్నారు. భక్తులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా 30 చలివేంద్రాలు, అత్యవసర చికిత్స అందించేందుకు 24 గంటలు నడిచేలా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. పంచాయతీ, రెవెన్యూ, హెల్త్, మిషన్‌భగీరథ, ఆర్టీసీ, ఫైర్, పోలీస్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ల ఆఫీసర్లు మూడు రోజుల పాటు గుట్టపైనే అందుబాటులో ఉండేలా జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా 900 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించడంతో పాటు 110 సీసీ కెమెరాలను సైతం ఏర్పాటు చేసినట్లు మల్యాల సిఐ నీలం రవికుమార్ తెలిపారు.

### ఆర్జిత సేవలు రద్దు

కొండగట్టు ఆలయంలో ప్రతిరోజు నిర్వహించే ఆర్జిత, వాహన పూజలను హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా రద్దు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. మంగళవారం నుంచి గురువారం వరకు ఈ సేవలు అందుబాటులో ఉండవన్నారు. మూడు రోజుల పాటు 24 గంటలూ ఆలయాన్ని తెరిచే ఉంచి భక్తులకు స్వామివారి దర్శనం కల్పిస్తామని చెప్పారు.

### సిద్ధంగా 4.2లక్షల లడ్డూలు

హనుమాన్ పెద్ద జయంతి వేడుకలు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తారని అంచనా వేసిన ఆలయ అధికారులు అందుకు తగ్గట్లుగా ప్రసాదాలు తయారు చేస్తున్నారు. కొండగట్టుకు వచ్చే భక్తులకు అందించేందుకు ఇప్పటికే 4.2 లక్షల లడ్డూలను సిద్ధం చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టేందుకు ఏర్పాట్లు చేసినట్లు డిపిఆర్ఓ అధికారులు తెలిపారు . ఇందులో భాగంగా సీతారాముల చరిత్ర, ఆంజనేయుడి చరిత్ర, సుందరకాండ వంటి అంశాలను నాటక రూపంలో ప్రదర్శించనున్నారు.



## నేడు స్వదేశానికి వలస

# కార్మికుని మృతదేహం

**పోలాండ్ తెలుగు అసోసియేషన్ చొరవతో ఇల్లు చేరనున్న మనోజ్ మృతదేహం**



**మల్యాల (మే 20 ) ప్రజా జ్యోతి:**
ఈనెల 12వ తేదీన పోలాండ్ దేశంలో నడుచుకుంటూ రోడ్డు పక్కగా వెళుతున్నటువంటి మల్యాల మండల కేంద్రానికి చెందిన పొన్నం మనోజ్ గౌడ్ అనే 29 సంవత్సరాల యువకుడిని అతి వేగంగా వెళుతున్న కారు ఢీకొనడంతో ఆ యువకుడు అక్కడికక్కడే మరణించాడు. అయితే పో లాండ్ దేశంలోని ఫిక్కి గ్రామంలోని ఓ కంపెనీలో విధులు నిర్వర్తిస్తూ ఉదయం ఐదున్నర గంటల సమయంలో డ్యూటీ కి వెళ్తున్న సమయంలో కారు ఢీకొనడంతో మనోజ్ మృతి చెందినట్లు పోలాండ్ లో ఉన్న తెలుగు వారు తెలిపారు. అయితే మనోజ్ మృతదేహం స్వగ్రామం మల్యాలకు రావడానికి ఆలస్యం జరిగే అవకాశం ఉండడంతో పోలాండ్ దేశంలో ఉన్న తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు చంద్రబాను అక్కల మరియు కార్యదర్శి శైలేంద్ర గంగుల లు పోలాడులోని భారత రాయబార కార్యాలయం మరియు స్థానిక పోలీస్ విభాగం దాంతోపాటు ఆసుపత్రి విమాన సంస్థలను సమన్వయం చేస్తూ మృతదేహాన్ని తక్షణమే భారత్ కు పంపించేందుకు కృషి చేశారు. ఈ మేరకు మంగళవారం మనోజ్ మృతదేహాన్ని పోలాండు పోలీసులు తెలుగు అసోసియేషన్ సభ్యులకు అప్పగించడంతో వారు భారతదేశానికి పంపించినట్లు మనోజ్ కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అయితే మనోజ్ మృతదేహం బుధవారం హైదరాబాద్ లోని శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు ఉదయం 6 గంటలకు చేరుకోనున్నట్లు పోలాండ్ తెలుగు అసోసియేషన్ సభ్యులు తెలియజేశారు. తమ కుమారుని పార్థివ దేహాన్ని స్వగృహానికి పంపించేందుకు కృషిచేసిన పోలాండ్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు చంద్రబాను అక్కల కార్యదర్శి శైలేందర్ గంగుల కు మనోజ్ గౌడ్ కుటుంబ సభ్యులు మల్యాల గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి...

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేత...**

**- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**కోరుట్ల మే 20 ప్రజాజ్యోతి ప్రతినిధి**

కోరుట్ల పట్టణంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో అగ్నిమాపక కేంద్రం లేకపోవడం వల్ల చుట్టుప్రక్కల ప్రమాదాలలో జరిగినప్పుడు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు అలాగే నియోజకవర్గం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు.

